


10లో

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 29-11-2025 | పేజీలు: 16






# గూడెంకు ఎన్నికలు లేనట్లే?

## సర్పంచ్ స్థానం ఎస్టీకి కేటాయింపు అర్హుల్లేక నిలుస్తున్న ఎలక్షన్

## 38 ఏళ్లుగా ఇదే తంతు నామినేషన్ల కోసం వేచి ఉన్న అధికారులు

దండేపల్లి, నవంబర్ 27 : ఆ ఊరి పేరు గూడెం.. దీనిని గిరిజన గ్రామం అనుకుంటే పొరబడ్డట్లే.. పేరును బట్టి అప్పటి ప్రభుత్వం ఎస్టీకి కేటాయించింది. కానీ ఇక్కడ ఒక్క గిరిజనుడు కూడా లేకపోవడం గమనార్హం. ఎప్పుడు ఎలక్షన్‌లు వచ్చినా దీనిని ఎస్టీకి కేటాయించడం పరిపాటిగా మారింది. గత 38 ఏళ్లుగా ఇక్కడ ఎన్నికలు జరుగడం లేదంటే ఆశ్చర్యానికి గురిచేస్తున్నది.

### 1987 నుంచి నిలిచిన ఎన్నికలు

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులోని గూడెం గ్రామ పంచాయతీలో 3468 జనాభా ఉండగా, 2140 మంది ఓటర్లు ఉన్నారు. 10 వార్డులు ఉన్నాయి. ఇందులో 5 జనరల్, 5 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. సర్పంచ్ స్థానాన్ని ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఎవరు ఏ ప్రాతిపాదికన జనాభా లెక్కించారో తెలియదు కానీ.. ఇక్కడ ఒక్క గిరిజనుడు లేకపోయినా ప్రభుత్వం ఏజెన్సీ గ్రామంగా గుర్తించింది. 1987 నుంచి ఎస్టీకి కేటాయిస్తూ వస్తున్నారు. కానీ అప్పటి నుంచి ఎన్నికలు జరగడం లేదు. సర్పంచ్ పదవిని ఎస్టీలకు రిజర్వు చేయడంతో అనేకసార్లు గ్రామస్తులు ఆందోళనలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది.

### బోసిపోతున్న నామినేషన్ కేంద్రం..

గూడెం జీపీలో నామినేషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారితోపాటు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారులు నామినేషన్ కేంద్రంలో నామినేషన్ల కోసం వేచి చూస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి దొరకకపోవడంతో ఇతర జనరల్ వార్డు స్థానాలకు కూడా పోటీ చేయడానికి అభ్యర్థులు ఆసక్తి చూపడం లేదు. దీంతో నామినేషన్ కేంద్రం బోసిపోతున్నది.






# మాతా శిశు మరణాలను అరికట్టేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

9లో

ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 28,( ప్రజా జ్యోతి)

మాత శిశు మరణాలను అరి క ట్టేందుకు పటిష్ట చర్యలు చేప ట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వైద్యాధికారులను ఆదేశించా రు. శుక్రవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో సంబంధి త అధికారులతో ఆయన సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాత శిశు మరణాలను అరిక ట్టేందుకు పటిష్ట చర్యలు చేప ట్టా లని, హై రిస్క్ కేసులను గు ర్తించి మెరుగైన చికిత్స కోసం రిమ్స్ కు తరలించాలని అన్నా రు. వైద్యుల సూచనల మేరకు బీపీ, షుగర్, రక్త, ఆపంసి స్కానింగ్, ఇతర వైద్య పరీక్ష లను సమయానుసారంగా నిర్వహించాలని, గర్భిణి, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితి పై నిరంతరం ఆశాలు,

# ప్రయాణం కష్టతరం..

**మంచిర్యాలలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులు ఆగమాగం**

**గత ప్రభుత్వం నిర్మించిన జంక్షన్‌లు కూల్చడంతో ఇబ్బందులు**

**ఆరునెలలు గడుస్తున్నా ఎలాంటి పనులు చేపట్టని వైనం**

**మంచిర్యాల టౌన్, నవంబర్ 28 :** మంచిర్యాల పట్టణంలోని ప్రధాన రహదారిపై ప్రయాణం కష్టంగా మారింది. ముఖ్యంగా లక్ష్మీటాకీసు, వెంకటేశ్వర టాకీసు చౌరస్తాల వద్ద జంక్షన్‌లు కూల్చివేయడంతో రాకపోకలకు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఐబీ చౌరస్తా నుంచి మందమర్రి, బెల్లంపల్లి వైపునకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రహదారిని ఆనుకుని ఇరుపక్కలా పలు కాలనీలున్నాయి. ఈ ప్రాంత వాసులు తమ వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలు సైతం ఈ రోడ్డుపై నుంచి వెళ్తుంటాయి. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరుగకుండా ఉండడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐబీ నుంచి లక్ష్మీటాకీసు వరకు నాలుగుచోట్ల రూ. నాలుగు కోట్లు వెచ్చించి జంక్షన్‌లను నిర్మించింది. వాటిని ఎంతో ఆకర్షనీయంగా, సుందరంగా తీర్చిదిద్దింది. ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహంతో పాటు, పార్లమెంట్ భవనాన్ని పోలిన ప్రతిమ, వెంకటేశ్వర టాకీసు చౌరస్తాలో వివిధ కుల వృత్తుల వారికి సంబంధించిన నమూనాలు, బెల్లంపల్లి చౌరస్తాలో త్రివిధ దళాలకు చెందిన ప్రతిమలు, లక్ష్మీటాకీసు చౌరస్తాలో పలు పక్షులు, సీతాకోక చిలుకలకు సంబంధించిన బొమ్మలు ఏర్పాటు చేసింది.

# కుష్టు వ్యాధి వంశపారం పర్యం కాదు

**జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు**

**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కుష్టు వ్యాధి వంశపారం పర్యం కాదని, కుష్టు వ్యాధి ఎండి టీచర్ ద్వారా ఆరు నెలల నుండి 12 నెలల వరకు తీసుకున్నచో నయమవుతుందని జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు తెలిపారు . జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారము మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో అలాగే జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో గ్రామీణ ఆరోగ్య సేవలు అందించడంలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులతో, నోడల్ సిబ్బందితో సమీక్ష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డిపిఎంఓ రాఘవయ్య, రాష్ట్రం నుంచి వచ్చిన డిపిఎంఓ చారి సకల రెడ్డిలు సమీక్ష, అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. సందర్భంగా డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ, జిల్లాలో జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధిని నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి నోడల్ సిబ్బందితో అందిస్తున్న వ్యాధి అవగాహన గుర్తింపు కార్డులు నమోదు చేయడము, రోగుల వివరాలను నమోదు చేయడము, సరైన సమయంలో మందులను అంద జేయడం, మొదలగు వాటిపైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు . జిల్లాలో ఇప్పటివరకు 87 కేసులు నమోదు అయ్యాయని , వీటన్నిటికీ ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల ద్వారా సిబ్బంది ద్వారా అవగాహన , చికిత్సలను అందించడం జరుగుతున్నదన్నారు . ముఖ్యంగా కుష్టు వ్యాధి అనేది



మైకోబాక్టీరియం లేపే అని బ్యాక్టీరియా వల్ల వచ్చు వ్యాధి ఇది చర్మానికి నరాలకు సోకుతుంది కుష్టు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి సుమారు ఐదు సంవత్సరముల వరకు పడుతుందని తెలిపారు . కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చుని, దీనికి వయసు లింగ బేధం లేదని, ముఖ్యంగా ఈరోజు తెలియజేసిన విషయాలు ఏమిటంటే ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది కేసులను ప్రారంభ దశలోని గుర్తించడము, అవగాహన కలిగించడము, ఎండిటి చికిత్స అందించడం చేయాలన్నారు . దీనివల్ల మనము అంగవైకల్యానికి దూరం చేయవచ్చని, ముఖ్యంగా ప్రజలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు చర్మంపైన ఈ రకమైన మచ్చలు ఉన్న సమీప కేంద్రమును సందర్శించాలని కుష్టు వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక కేసులు భారత దేశంలో ఉన్నందున మనము ఈ కార్యక్రమంలో ముమ్మరంగా చేపట్టి 2027 వ సంవత్సరం నాటికి పుష్టి వ్యాధిని లేకుండా చేయాలని అందరూ ముందుకు వచ్చి అవగాహన కలిగిస్తూ చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో అందిస్తున్న వైద్య సేవల పైన అయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ , డిపిఓ రాఘవయ్య , డిపిఓ ప్రశాంతి, శ్రీకాంత్ రావు, ఎస్ శంకర్, ఆప్తాల, ఆఫీసర్ నాందేవ్ సత్తయ్య సి హెచ్ ఓ లు, వైద్యాధి కారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# తమ మనోభావాలను కించపరిచిన కోమటిరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి

**మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం నాయకులు**

**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** పద్మశాలి సామాజిక వర్గం మనోభావాలను కించపరిచిన కోమటిరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని మంచిర్యాల జిల్లా పద్మశాలి సంఘం నాయకులు డిమాండ్ చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో పద్మశాలీల మనోభావాలను గాయపరిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైఖరికి శుక్రవారం నిరసన తెలియజేశారు . పున్న కైలాస్ నేతకు తమ సపోర్ట్ మద్దతు తెలియజేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంఘాల, పద్మశాలి సంఘం ల తరపున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ , పున్న కైలాస్ నేత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోలీస్ కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉస్మానియా విద్యార్థి జేఏసీ నాయకుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గత 14 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అంకితమై పార్టీ అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, నిస్వార్థంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తున్నట్లు తెలిపారు . నల్లగొండ జిల్లాకు చెందిన ఒక బీసీ నాయకుడు పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పున్న కైలాస్ నేతకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వెంటనే తొలగించాలని




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి లెటర్ రాయడాన్ని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, బీసీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షునిగా కొనసాగే విధంగా సహకరించాలని కోరారు. లేకుంటే బీసీల, పద్మశాలీల ఆగ్రహానికి పార్టీ నష్టపోకుండా చేసుకోవాలని కోరారు. జిల్లాలో పద్మశాలీలను బీసీలను రాజకీయంగా ఎదగ నీయకుండా చేసే కుట్రలో భాగంగా కైలాస్ నేతను డీసీసీ పదవి నుంచి తొలగించేందుకు వెంకట్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసి, మంత్రి కోమటిరెడ్డి పద్మశాలీలకు మాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం మరియు బీసీ సంఘాల నాయకులు చిప్పరామస్వామి, ఆడిచర్ల రాజేశం, అశోక్ వేముల, పి శ్రీనివాస్, అంకం సతీష్ , చెలిమెల అంజన్న, డి రాజేశం గౌడ్, జోరిగాల సత్యనారాయణ, గోపతి లక్ష్మణ్, నరసన్న ,భిక్షపతి, రాజన్న,చారి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.

**కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలి మండల అధ్యక్షులు ఎండి ఈసా. . .**

**తాండూర్ నవంబర్ 28 ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా అన్నారు శు క్రవారం రోజున మండల కేంద్రంలోని గోపాల్ నగర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరంగి శంకర్ యువకులను కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండి ఈసా, సీనంగి శంకర్ మాట్లాడుతూ కార్యకర్తలందరూ సమన్వయంతో ఉంటూ పార్టీ అభ్యర్థులను బలపరుస్తూ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను బలపరుస్తూ ముందుకు సాగాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచేలా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లోయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి %ఎం% జుబైర్, ముదిమాడుగుల సురేష్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గోపాల్ నగర్ గ్రామ యూత్ అధ్యక్షులు గాజుల హరీష్, మాజీ ఉపసర్పంచ్ ఆదాం ఖాన్, ముస్కె సాగర్ ,సమ్మి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జన్నారం పట్టణ ఆటో యూనియన్ ఎన్నిక.



**జన్నారం,నవంబర్28(ప్రజాజ్యోతి):** జన్నారం పట్టణ ఆటో యూనియన్ కార్యవర్గాన్ని శు క్రవారం రోజున ఎన్నుకున్నారు.ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ సాబీర్, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మునీర్, ప్రధాన కార్యదర్శిగా ఐద్రుద్దీన్ భాష, కోశాధికారిగా సలీం, ముఖ్య సలహాదారులుగా ఎండి నసీర్, మహమూద్ ఖాన్ లను ఏకగ్రీవంగా శుక్రవారం రోజున ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జీతాలు రాకపోవడంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది

- మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు

**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు . ఈ విషయం పై శుక్రవారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సుధామల్ల హరికృష్ణ మాట్లాడుతూ , ఈ 80 శాతం కార్మికులు అద్దె ఇళ్లలో ఉంటున్నారని వారికి జీతాలు రాకపోవడంతో ఇంటి యజమాన్యాలు వారిని ఇబ్బంది పెడుతున్నారని, కిరాణా ఉద్యోగర వాసులు కొందామన్న జీవుల చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల డేటా అప్రోల్ కాకపోవడం తో కార్మికుల జీతభత్యాలు నిలిపివేయబడ్డాయన్నారు . గత 30 సంవత్సరాల నుంచి మంచిర్యాల మున్సిపాల్టీలో పనిచేస్తున్న ఇంజనీర్ విభాగంలోనీ వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ ల డేటా అప్రోల్ ఇప్పటి వరకు సిడిఎంఏ కార్యాలయంలో వారి పేర్లు నమోదుకాలేదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 76 మంది పేర్ల డాటా అప్రూవల్ కాలేదని , కార్మికుల పేర్ల డాటా అప్రూవల్ కాకపోవడం



వల్ల అక్టోబర్, నవంబర్ రెండు నెలల జీతభత్యాలు ఆపివేయడం జరిగిందని తెలిపారు .తెలంగాణలో ఉన్న అన్ని మున్సిపాలిటీల డాటాలను సిడిఎంఎ కార్యాలయానికి పంపించినప్పటికీ, ఇక్కడి మంచిర్యాల మున్సిపాల్ నుంచి ఇప్పటివరకు డేటా అప్లోడ్ కాకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా కార్మికుల మీద దయతలిచి వారి పేర్ల డాటా అప్రోల్ చేయించి ప్రభుత్వం నివేదికలో చేర్పించి కార్మికులకు తగు న్యాయం చేయాలని, వారికి పెండింగ్లో ఉన్న రెండు నెల జీతాలు వెంటనే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కాంటాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోహెల్ ఖాన్, షేక్ సలీం, పూరెళ్ళ హరీష్, దిలీప్, నవీన్, విక్రమ్, జానీ మియా, ముజీబ్ ఖాన్, దుర్గయ్య, పెర్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

**తాండూర్ నవంబర్ 28 ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని అందరూ సమన్వయంతో పనిచేసి అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లాఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి అన్నారు శుక్రవారం తాండూరు మండలం మాదారం టౌన్ షిప్ లోని ఐఎన్టీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు అన్ని వర్గాల వారిని కలుపుకోనిపోతూ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు గ్రామపంచాయతీలో పోటీ చేసే ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకొని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరం దామోదర్ రెడ్డి నాయకులు పుట్ట శ్రీనివాస్ తోట శ్రీనివాస్ పాముల వెంకటేష్ బానేష్ రవి తదితరులు పాల్గొన్నారు

# బహుజనుల ఆరాధ్య దైవం పూలే సేవలు చిరస్మరణీయం : రూపునర్ రమేష్

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ మాట్లాడుతూ బహుజనుల ఆరాధ్య దైవం, ఆరోగ్యదేవ మహాత్మ జ్యోతిరావు పూలేనని పేర్కొన్నారు. చదువుతోనే సమాజ మార్పు సాధ్యమని, బహుజనుల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసి చదువుకునే అవకాశాలను పూలే దంపతులు కల్పించారని ఆయన అన్నారు. సమాన విద్య, అంటరానితనం నిర్మూలన కోసం మహాత్మ పూలే జీవితాంతం పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రేగుంట కేశవ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘ రైతు అధ్యక్షుడు వైరాగడి మారుతి పటేల్, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గురునులే మేంగాజీ, మాలి సంక్షేమ



సంఘం రాష్ట్ర నాయకుడు న్యాయవాది నీకుడే రవీందర్, అఖిల భారత మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నా గోశే శంకర్, వాంకిడి మాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబురావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ మైనారిటీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు షేక్ అసాద్, కోలాం సంఘం జిల్లా అధ్యక్షుడు జలపతి, లుంబిని దీక్ష భూమి మాజీ అధ్యక్షుడు దుర్గం తిరుపతి, షిండే రాందేవ్, పులగం వెంకన్నతో పాటు వివిధ మండలాల మాలి సంఘ నాయకులు పాల్గొన్నారు

# పోలింగ్ స్టేషన్ల పరిశీలన

**జైపూర్: నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జైపూర్ మండలంలోని నర్వ,వేలాల, శివ్వారం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు జిల్లా డిసిపి భాస్కర్,మండల ఎసిపి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వనజ రెడ్డి,సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ శ్రీధర్,మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ,మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.పోలింగ్ ఏర్పాట్లు భద్రతా వ్యవస్థ, ఓటర్ల రాకపోకలు, సిబ్బంది నియామకాలు వంటి అంశాలను



అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సురేష్, ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో సాగేందుకు అందరూ సహకరించాలని అధికారులు సూచించారు. ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని గ్రామాల నాయకులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్ 30న శ్రీరాంపూర్లో ఉద్యోగ క్రీడకారులు కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

- వాల్ పోస్టర్ బ్రోచర్ ను విడుదల చేసిన సింగరేణి సీఎండీ బలరాం

**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సిఈఆర్ క్లబ్బులో డిసెంబర్ 28న ఉద్యోగ క్రీడా కారులు, కళాకారులు, అధికారుల ఆత్మీయ సమేమళ నాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయం పై శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ గూడారి యాదిరెడ్డి సింగరేణి భవన్ లో రిటైర్డ్ డీవైజీఎం (పర్సనల్) ప్రేమ్కుమార్, సీనియర్ క్రీడాకారుడు గోవర్ధన్లు హైదరాబాద్ లో సీఎండీ బలరామ్, డైరెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ నెల 30 న జరగవలసిన ఆత్మీయ సమ్మేళనం అనివార్యకారణాల వల్ల డిసెంబర్ 28 కి వాయిదావేసి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం వాయిదా పడిన విషయాన్ని అందరు ప్రత్యేకంగా గమనించి సహకరించాలని కోరారు . ఈ సమ్మేళనానికి శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని, సింగరేణి సీఎండీ బలరామ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులు, రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి, కమిటి సభ్యులు మాట్లాడుతు, ఈ నెల 30న కోలిండియా కబడ్డీ పోటీలు, డిసెంబర్ 8 నుంచి సేఫ్టీ వారోత్సవాలున్నందున ఆత్మీయ సమ్మేళణాన్ని డిసెంబర్ 28న జరుపుకోవడానికి కమిటి నిర్ణయించిందని తెలిపారు. 28 డిసెంబర్న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు, రిటైర్డ్ జీఎంలు, అధికారులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత....

**ఎన్ఫోర్స్మెంట్, డిటిరాజ్ కుమార్, శ్రీనివాస్...**

**చింతల మానేపల్లి:నవంబర్ 28,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాలమండలంలో విశ్వసనీయమైన సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ డీటీ రాజ్ కుమార్, శ్రీనివాస్ మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో గోయినే శంకర్, గొంగ్లే రాజ్ కుమార్ అనే వ్యక్తులకు చెందిన కార్డు దారుల నుండి కొనుగోలు చేసి అక్రమంగా దాచిన పీడీఎస్ బియ్యం సుమారు 10 క్వింటాళ్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం దుర్వినియోగం చేసి రీసైక్లింగ్ చేసినట్లయితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని తెలిపారు.

# సంఘ సంస్కార్త మహాత్మా జ్యోతిభా పూలే 135 వ వర్ధంతి.

**వాంకిడి,నవంబర్ 28(ప్రజాజ్యోతి ):** లుంబిని దీక్ష భూమి ఆసిఫాబాద్ లో శుక్రవారం రోజు,మహాత్మా జ్యోతిభా పూలే, 135 వ, వర్ధంతి కార్యక్రమంలో భాగంగా భారతీయ సామాజిక వేత్త , కుల వ్యతిరేక సంఘ సంస్కర్త బహుజన నాయకులు . అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారని, మహిళలు, అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి కృషి చేసినారు, జ్యోతిరావు పూలే భార్య,సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించాడు. పూలే , అతని అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారచి చదువుకు ప్రాముఖ్యత కలిపించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దుర్గం యశ్వంత్ రావు, సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం సుధాకర్, దుర్గం మారుతి, జాడి రవిదాస్, కాట్కార్ అజిత్, సాయి, మహేష్ ,దుర్గం పురుషోత్తం, దుర్గం కారుణ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏట మధుకర్ ఆత్మహత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్
- మంచిర్యాల డిప్యూటీ పోలీస్ కమీషనర్ కు వినతి పత్రం

**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బిజెపి వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మంచిర్యాల డిప్యూటీ పోలీస్ కమీషనర్ ను కోరారు. మంచిర్యాల డిప్యూటీ కమీషనర్ కార్యాలయంలో కలసి శుక్రవారం భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆద్వర్యం లో బిజెపి నాయకులు వినతి పత్రం ఇచ్చారు .. పోలీస్ యంత్రాంగం నిందితులను అరెస్టు చేయడంలో జాప్యం చేయడం కారణంగా వారు హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని ఆస్టే పై భాజపా న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో హైకోర్టు శుక్రవారం స్టే వెకేట్ చేసిందని ,ఏట మధుకర్ మరణానికి కారణం అయినా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడానికి మార్గం సుగమం అయిందని కనీసం ఇప్పుడైనా పోలీసులు వారిని అరెస్టు చేయాలని డిప్యూటీ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, మోటపలుకుల తిరుపతి, కాసెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పేరుకే వాగ్దానాలు! అమలుకు నోచుకోని హామీలు!

**మంచిర్యాలరూరల్ నవంబర్28(ప్రజాజ్యోతి):** రాష్ట్ర రాజకీయాలు మరోసారి వాగ్దానాల వలయంలో చిక్కుకున్నాయి."మహాలక్ష్మి పథకం 2500 పథకానికి గోవిందా!తులం బంగారానికి తూట్లు!పత్తా లేని పింఛన్ పెంపు! జాబ్ క్యాలెండర్‌కు జాడేదీ?"ఇటీవలి కాలంలో ప్రజలు,నిపుణుల వద్ద వినిపిస్తున్న ప్రశ్నలివే.ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన గ్యారంటీలతో ఓటర్లను కట్టిపడేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు సమీపిస్తున్న వేళ,ఆ గ్యారంటీల అమలుపై స్పష్టత లేకపోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎన్నికల నాడు 'ఆరు గ్యారంటీలు'ప్రతి ఇంటికీ ఆశాభావం అప్పటి ప్రచార బరిలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ప్రజల్లో విపరీతమైన ఆకర్షణ కలిగించాయి. మహాలక్ష్మి పథకం 2500 ,తులం బంగారం,పింఛన్ పెంపు,జాబ్ క్యాలెండర్,ఉపాధి హామీలు,ఈరంగురంగుల హామీలు ఓటర్లను కాంగ్రెస్ వైపు మళ్లించేందుకు కీలక పాత్ర పోషించాయి.బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకత,తమ ఆర్థిక ఇబ్బందులను చెప్పి బయటపడలేకపోవడం, పట్టణ,గ్రామీణ స్థాయిలో పెరిగిన గ్యాప్.

**-గతబీఆర్ఎస్ అప్పులే మాపై భారమయ్యాయి**

"ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల వద్ద ఒకే వాదన వినిపిస్తోంది."ప్రజలారా, మేము గ్యారంటీలను అమలు చేయాలనుకుంటున్నాం.కానీ గత ప్రభుత్వం ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసింది".ముఖ్యమంత్రి నుండి పార్టీ శ్రేణుల వరకు ఈ మాట ప్రతీ సభలో వినిపిస్తోంది.వారు చెప్పే గణాంకాల ప్రకారం రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, పథకాలు అమలుకు నిధులు సమకూర్చడం కష్టమైందని వివరిస్తున్నారు.

**బీఆర్ఎస్‌కు పార్టీ "కాంగ్రెస్ పార్టీ"పై ఎదురు దాడి**

ఇక బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్‌పై ఎదురుదాడి చేస్తోంది."రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చినది మేమే"పథకాల్ని విస్తరించినది మాపాలన"గ్యారంటీల పేరిట మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేశారు"అంటూ విమర్శలు గుప్పిస్తోంది.ఆర్థిక పరిస్థితులు బాగున్నపుడే తమ పాలనలో భారీ సంక్షేమాన్ని అమలు చేశామని,ఇప్పుడు కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో తప్పించుకుంటోందని ఆరోపిస్తోంది. అయితే అసలు తీర్పు ప్రజలే చెబుతారు.గ్రామీణ ప్రాంతాల్లో ముందు వచ్చిన ప్రభుత్వం గాని,ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గాని చెత్త మౌలిక సదుపాయాలు,నీటి సమస్యలు, రహదారుల అధ్వాన్న స్థితి,విద్యారంగంలో లోపాలు, ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరత,ఇలాంటి విషయాల్లో పెద్దగా మార్పు కనిపించడం లేదని ప్రజల అభిప్రాయం. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం చాలా స్పష్టంగా ఉంది.గ్యారంటీలు ఇస్తున్నప్పుడు వాస్తవిక ఆర్థిక అంచనాలు చేయలేదు.బీఆర్ఎస్ కాలంలో అధిక వ్యయాలు,అప్పుల పెరుగుదల తర్వాతి ప్రభుత్వానికి బరువైంది.కాంగ్రెస్ కూడా పెద్ద ప్రకటనలు చేసినప్పటికీ, ఆదాయ వనరులు ఎలా పెంచాలి అన్న రోడ్‌మ్యాప్ స్పష్టంగా చూపలేదు.రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షణ కూడా గత రెండేళ్లలో పెద్దగా పెరగలేదు.దీంతో సంక్షేమ పథకాల అమలుకు నిధుల సమీకరణ సవాలుగా మారింది. ప్రస్తుతం నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి లిట్మస్ టెస్ట్‌గా నిలవనున్నాయి. కాంగ్రెస్ అమలు జాప్యం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరిగితే ప్రతి పక్షాలకు అవకాశం.బీఆర్ఎస్ పునరుద్ధరణకూ ఇదే అవకాశం.బీజేపీ కూడా గ్యారంటీల వైఫల్యాన్ని లబ్ధిదారుల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో ఉంది.ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు, గ్యారంటీలకు గడువు ఇస్తారా!లేదా!గ్యారంటీలే ప్రభుత్వాన్ని గడగడలాడిస్తాయా వేచి చూడాలి.రాష్ట్ర ప్రజల్లో ఒక్క మాట ఎక్కువగా వినిపిస్తోంది."మాటలు చాలించాయి హామీలు అమలు చేయాలి!ఏ పార్టీ అయినా సంక్షేమాన్ని ప్రకటించడమే కాదు, వాటిని అమలుచేసే ఆర్థిక ప్రణాళిక, పాలనా నిబద్ధత అవసరమని నిపుణుల అభిప్రాయం.

# శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్లలో ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలి

- ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె బాజీ సైదా
- జి.ఎం. కార్యాలయంలో నవంబర్ నెల స్ట్రక్చర్ సమావేశం



**మంచిర్యాల ,28,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్లల్లో ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సమస్యలపై ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నవంబర్ నెల స్ట్రక్చర్ సమావేశం శు క్రవారం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షత న జరిగింది . ఈ సమావేశం లో యాజమాన్యం తరపున ఇతర అధికారులు ఎస్ఓటూ జిఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్, ఇతర విభాగాల అధికారులు పాల్గొనగా, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తరపున ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె బాజీ సైదా, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు కొట్టే కిషన్ రావు, మోత్కూరు కొమురయ్య, ప్రసాద్ రెడ్డి, సంపత్ ,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఐ కే -1 ఏ గని మెయిన్ గేటు నుంచి సౌత్ బంకరు ఫ్యాన్ హౌస్ వరకు డాంబర్ రోడ్ నిర్మించి దీపాలను ఏర్పాటు చేయాలని, ఇదే గని స్టేజి నుంచి టాయిలెట్స్ వరకు డాంబర్ రోడ్ నిర్మించి దీపాలు ఏర్పాటు చేయాలని, ఎస్ఆర్పి ఓసి లో జనరల్ అసిస్టెంట్ లకు రెస్టుహాలను నిర్మించాలని, మహిళల రెస్టు హాల్లను విస్తరించాలని, సైట్ ఆఫీసు దగ్గర ఉన్న మరుగుదొడ్లను విస్తరించాలని ,ఏరియా వర్క్ షాప్ మిషన్ షాప్ లో ఓ.టి.టి క్రేన్ ను ఏర్పాటు చేయాలన్నారు . డివిజన్ లోని అన్ని డిపార్ట్మెంట్లకు కలిపి ఒక వెల్ఫేర్ ఆఫీసర్ నియమించాలని ప్రతిపా దించారు. అలాగే జీఎం ఆఫీసులో జిఎం సెక్షన్ కు ఆఫీసు బాయిలను నియమించాలని, శ్రీరాంపూర్ ఓసి లో కొత్త డోజర్లను తీసుకురావాలని, శ్రీరాంపూర్ ఓసి లో ఇపి ఫిట్టర్లను భర్తీ చేయాలని, శ్రీరాంపూర్ లోని అన్ని గనులలో నాణ్యమైన డ్రిల్ రాడ్స్ ,టబ్ వీల్స్ చమ్మస్ లను ఏర్పాటు చేయాలని, చలికోట్లను, గ్లౌసులను, సాక్సులను, డాగ్ నేల్స్ లను ఏర్పాటు చేయాలన్నారు . శ్రీరాంపూర్ డివిజన్లోని ఎస్ఆర్ పి %-% 1, ఆర్కే న్యూటెక్ గనులలో ఖాళీగా ఉన్న క్యాటగిరి ప్రమోషన్లను ధ్రువ పరచి ప్రమోషన్లను ఇవ్వడానికి కార్పొరేట్ కు ప్రతిపాదనలు పంపించాలని, ఆర్కే -7 క్యాంటీన్లో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ మరమత్తు పనులు త్వరగా తిన పూర్తి చేయాలని బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా ఈ సమావేశంలో యాజమాన్యం కు తెలిపి త్వరగా పరిష్కరించాలని కోరారు.

# నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** రాబోయే 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ముందు నామినేషన్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) దీపక్ తివారి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లాలోని కెరమేరి, జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలను పరిశీలించి, సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ, నామినేషన్ పత్రాల ధృవీకరణ, అభ్యర్థుల వివరాల నమోదు, అవసరమైన రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలని సూచించారు.



**దీపక్ తివారి ముఖ్యంగా చెప్పారు**

నామినేషన్ కేంద్రాల వద్ద పోస్టర్లు, బ్యానర్లు, అనవసర గుంపులు, ప్రచారాలు లేకుండా ఉండాలి. పోలీసులు, అధికారులు కలిసి శాంతి భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి. నామినేషన్ ప్రక్రియలో చట్టవిరుద్ధమైన అడ్డంకులు, ఇబ్బందులు రాకుండా చూడాలి. నిర్ణీత గడువులో వచ్చిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించాలి. ఈ కార్యక్రమంలో సంబంధిత స్థానిక అధికారులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అన్ని విధాలా నామినేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.

# వాంకిడి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పేంటు నామినేషన్ దాఖలు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల కేంద్రంలో రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా సెల్వేట్కార్ పేంటు గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శోభాయమానంగా మార్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ, టౌన్ అధ్యక్షులు అనిల్, హంసరాజ్ తదితర నాయకులు పేంటుకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. పేంటు మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన రాజకీయ ప్రయాణానికి ధ్యేయమని తెలిపారు. శుద్ధి తాగునీరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా బలోపేతం, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల



వంటి ప్రాథమిక అవసరాల తీర్చడంలో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతానని నొక్కి చెప్పారు. ప్రజల్లో ఇప్పటికే కొనసాగుతున్న తన సేవా కార్యక్రమాలే మద్దతును పెంపొందిస్తున్నాయని, గ్రామ అభ్యున్నతి కోసం మరింత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలు విశ్వసిస్తే సర్పంచ్గా గెలిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చేందుకు కృషి చేస్తానని పేంటు హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు యువజన నాయకులు, అనేక మంది కార్యకర్తలు పాల్గొని తన అభ్యర్థిత్వానికి ఐక్య మద్దతు తెలుపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

**దండేపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన పానకంటి కిషన్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు.అతనిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకోసం అతనితో దండేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 1995–96 లో చదువుకున్న 10వ తరగతి బాల్యమిత్రులు రూ. 35000 ఆర్థిక సాయం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు కుంచె కిషన్, బొద్దుల భూమన్న, గడ్డం రామ్ చందర్, కే .ఎన్. రాజు, రామ్మోహన్, రాజేందర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలపై డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమీక్ష సమావేశం




**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నేతలు, సర్పంచ్ ఆశావాహుల సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామ స్థాయి సర్పంచ్ ఎన్నికల పరిస్థితులు, పార్టీ బలోపేతం, అభ్యర్థుల ఎంపికపై వివరణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, “గ్రామాల్లో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, స్థానిక నాయకులతో సంప్రదించి బలమైన అభ్యర్థులను ముందుకు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. ఎన్నికల విజయం సాధించడానికి ఏకతాటితో పని చేయాలి. ప్రజలకు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేరవేయడం ముఖ్యమే” అని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరైన సర్పంచ్ ఆశావాహులు తమ అభిప్రాయాలను, సూచనలను సమావేశంలో వ్యక్తం చేశారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూర్నూలె నారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ శ్యామ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, సుధాకర్, తిరుపతి, గణేష్ తదితర నాయకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగింది, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పర్యవేక్షణలో సర్పంచ్ ఎన్నికల బలోపేతానికి కృషి కొనసాగిస్తారని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. .

**తాండూర్ నవంబర్ 28 ప్రజాజ్యోతి:** పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమంగా రవాణా చేయకుండా కట్టడి చేయాలని తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్న అన్నారు.మండలంలోని రేపల్లెవాడ వద్ద గల మంచిర్యాల ఆసిఫాబాద్ అంతర్ జిల్లాల సరిహద్దు చెక్పోస్టును ఆమె శు క్రవారం తనిఖీ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమ మద్యం, డబ్బు రవాణాపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మంత్రి పై రెడ్డి నేతల దురుసు ప్రవర్తన.



**చెన్నూర్ నవంబర్ 28(ప్రజాజ్యోతి):** మంత్రి అనే కనీస గౌరవం లేకుండా కత్తరశాల గ్రామ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు మంత్రి పట్ల ప్రవర్తించిన తీరు స్థానికంగా చర్చనీయాంశం అవుతుంది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గురువారం రోజు రాత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ టికెట్ విషయమై కత్తరశాల గ్రామానికి చెందిన ముగ్గురు రెడ్డి సామాజిక వర్గ నేతలు పార్టీ టికెట్ తమకే ఇవ్వాలంటూ మంత్రి పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు మంత్రి వ్యక్తిగత సహాయకుడే పార్టీలో జరుగుతున్న వర్గపోరుకు ప్రధాన సూత్రదారి అంటూ కార్యకర్తల ఎదుటే మంత్రి వ్యక్తిగత సహాయకుడిని నిందించినట్లు సమాచారం. వీరు గతంలోనూ కత్తరశాల గ్రామంలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడంతో పాటు తన ఆగడాలకు అడ్డుపడుతున్నారనే నెపంతో సొంత పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలుండగా, నేడు దళితుడైన మంత్రిపై దురుసుగా ప్రవర్తించడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

## ఓ పుట్టినరోజు ఒక కుటుంబానికి ఆశగా మారిన రోజు.

**మందమర్రి, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మిట్టపల్లి సాయి తేజ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి పట్టణానికి చెందిన కవిత అనారోగ్యంతో బాధపడుతూ, అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన పరిస్థితిలో ఉండగా, కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందని, స్థానికుల ద్వారా విషయం తెలిసిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ముందుకు వచ్చి, సాయి తేజ పుట్టినరోజు సందర్భంగా కవిత కుటుంబానికి రూపాయలు 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్‌కుమార్ మాట్లాడుతూ,మన ప్రాంతంలో ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నారంటే, అది ఒక్కరి సమస్యగా కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా భావించాలి. మనం చిన్న సహాయం చేసినా, ఆ సహాయం అవసరమైన



కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుంది అని,ఒకరి కోసం ముందడుగు వేయడం మనిషితనానికి పెద్ద ఉదాహరణ,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జావిద్ పాషా, చరణ్, సుందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి నాగేష్ ఆధ్వర్యంలో చేరికలు

**సిర్పూర్ (టి) కానిస్టెన్సీ నవంబర్ 28, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో టిఆర్పి పార్టీ ప్రభంజనం టిఆర్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి నాగేష్ ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలో చేరికలు జరిగినాయి దాదాపు 50 మంది టిఆర్పి పార్టీలో చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి నాగేష్ మాట్లాడుతూ కెరమెరి మండలంలోని ప్రజలు టిఆర్పీ పార్టీలో చేరడానికి ఎంతగానో ఉత్సాహంగా వచ్చి పార్టీ కండలు వ కప్పికున్నారని అన్నారు. వేరే పార్టీలలో చేరి వారి జెండాలు మోయడానికి పరిమితమయ్యా మని విసుకు చెంది బీసీల కొరకే పెట్టినటువంటి ఈ పార్టీ ద్వారా మాకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. జిల్లాలో 335 సర్పంచ్ సీట్లు ఉంటే బీసీలకు కేటాయించింది కేవలం 20 మాత్రమే ఇంత మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిని పార్టీలను ప్రజలు అసలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీలకు దీటైన పోటీని ఇచ్చే పార్టీ టిఆర్పి పార్టీ అని అన్నారు. అనంతరం కెరమెరి మండల టిఆర్పి పార్టీ అధ్యక్షు నిగా నాగోషి మొండిని నియమించారు అధ్యక్షులు నాగోషి మొండి మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన అన్నారు. వారిని నమ్మి టిఆర్పి పార్టీలో చేరామని అన్నారు. కెరమెరి మండలంలో ప్రతి గ్రామానికి టీఆర్పీ పార్టీని తీసుకుని వెళ్లి ప్రతి గ్రామములో టిఆర్పి పార్టీ జెండాను ఎగరవేస్తా మని అన్నారు. చెప్పి ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు నాగోషిముండి ప్రధాన కార్యదర్శి మారుతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మందమర్రిలో పూలే వర్ధంతి వేడుక.

**మందమర్రి, నవంబర్ 28(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ నేతృత్వంలో పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ,సామాజిక అసమానతలపై పూలే చేసిన పోరాటం, బడుగు వర్గాల విద్యాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. 1873లో సత్యశోధక్ సమాజ స్థాపనతో సమానత్వానికి పూలే నాంది పలికారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనలో ఆయన స్ఫూర్తి మార్గదర్శకమని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, పలు కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీసీసీ అభివృద్ధి కి కృషి చేయాలి

**సిర్పూర్ కాగజ్ నగర్ జీసీసీ సొసైటీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు**



**కాగజ్ నగర్ రూరల్: నవంబర్28 (ప్రజా జ్యోతి):** ఈ రోజు సిర్పూర్ కాగజ్ నగర్ జీసీసీ సొసైటీ గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ యొక్క సర్వసభ్య సమావేశాన్ని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ మరియు సొసైటీ చైర్మన్ గుడిమళ్ల సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను మేనేజర్ సిడం మనోహర్ చదివి వినిపించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరఫున మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్న డీఆర్ డిపోలను బలోపేతం చేసి, బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు అందించాలని కోరారు. అవసరమైన చోట కొత్త భవనాల నిర్మాణానికి, ధాన్యం, కందులు, మొక్కజొన్న, సోయా వంటి పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం తీర్మానం చేశారు. అంతేకాక గోదాములను రిపేర్ చేసి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీసుకుని పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. జీసీసీకి చెందిన ఆస్తులు, భూములను రక్షించే చర్యలు తీసుకోవాలని, సంస్థ అభివృద్ధి దిశగా సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని డివిజనల్ మేనేజర్ సూచించారు. అనంతరం కాగజ్ నగర్ జీసీసీ పెట్రోల్ బంక్‌ను పరిశీలించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ హేమలత, సిబ్బంది చందు, ప్రదీప్, కిష్టు,సత్యం,ప్రవీణ్, సొసైటీ సేల్స్‌మెన్, అధికార అనధికార డైరెక్టర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మహా ధర్నా

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్నారని పేర్కొన్నారు. దశు క్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు డిసెంబర్ 3న హైదరాబాద్‌లో సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల మహా ధర్నా నిర్వహిస్తామని, జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి దీన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు ప్రభుత్వాన్ని సవాల్ చేశారు: అక్రెడిటేషన్లు, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాల మంజూరు, వృత్తి కమిటీల పునర్వ్యవస్థాపన వంటి కనీస సౌకర్యాలను వెంటనే అందించాలన్నారు. అలాగే సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అక్రిడిట్ కమిటీ సభ్యులు ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి సతీష్, ఆసిఫాబాద్ ప్రెస్ క్లబ్ నాయకులు, ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆటపాటలతో అభ్యసనం సాగించాలి

**నిర్మల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న ఈరోజు నిర్మల్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఈద్గావ్ ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ, ప్రాథమిక విద్యాభ్యాసం విద్యార్థుల జీవితంలో పునాది వంటిదని, ఇక్కడ నేర్చుకున్న అంశాలు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలియజేశారు. కావున విద్యార్థులు ఆటపాటలతో అభ్యసనం సాగించి, అభ్యసన ఫలితాలలో ప్రగతిని కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే అంశాలను, శ్రద్ధగా వింటూ సృజనాత్మకంగా ఆలోచించి, సాధన చేయాలన్నారు. అదేవిధంగా అభ్యసన ఫలితాల ఆధారంగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలు మరియు వర్క్ పుస్తకాలను సాధన చేయాలన్నారు. ప్రాథమిక విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించి, అభ్యసన ఫలితాల్లో మెరుగైన సామర్థ్యాలను పెంపొందించేలా చూడాలన్నారు. ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మండల విద్యాధికారి నాగేశ్వరరావు, ఈద్గాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజా రాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోహిదాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచిత మాటలను ఖండిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 27 ( ప్రజాజ్యోతి ):** నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన పున్న కైలాష్ నేత పై అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరింపులకు పాల్పడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు %డ% బీసీ సంఘ నాయకులు శుక్రవారం పట్టణం లోని జిల్లా పరిషత్ విశ్రాంత భవనం ముందర తీవ్రంగా హెచ్చరించారు. ఒక బీసీ బిడ్డపై కక్షపూరితమైన వ్యవహార శైలిని మానుకోవాలని అలాగే డిసిసి అధ్యక్ష పదవి నుండి తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి లెటర్ రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బీసీ బిడ్డలు ఎదుగుతే చూడలేని తనాన్ని మానుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికలకు ముందు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డిపై ఎన్నో సార్లు అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇదే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనే ముచ్చట ఇప్పుడెందుకు గుర్తుకొచ్చింది అని గుర్తుచేశారు. అంతేకాకుండా మందికి మంగళవారం మనకు సోమవారం అన్న చందంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహార శైలి ఉందనీ మరోసారి బిసి బిడ్డలపై ఇలాంటి బెదిరింపులు పునరావృతం అయితే మాత్రం రాష్ట్రంలో తీవ్ర పరిణామాలను ఎదురుకోవాల్సివస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ రవిందర్, కామన్వార్ విఠల్, ఆడెపు మధు, తుమ్మ రాజు, వేముల కృష్ణ, కొక్కుల లింగన్న, రాజన్న, పసుపుల విజయ్, గంగాధర్ పాల్గొన్నారు.



## మహాత్మా పూలే ఆశయ సాధనకు అందరూ పాటుపడాలి

**మంచిర్యాల, 28, నవంబర్ ( ప్రజా జ్యోతి):** సమాజంలోని మెజార్టీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం 170 ఏళ్ల క్రితమే సామాజిక న్యాయపోరాటాన్ని కొనసాగించిన మహాత్మా పూలే అందించిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి అందరూ పాటుపడాలని అసోసియేషన్ అధ్యక్షులు అమిరి శెట్టి నాగేశ్వరరావు, నల్ల పూరి రమేష్, జనరల్ సెక్రెటరీ టి నరేంద్రబాబు, అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు వేముల మురళి, డిజిఎం కార్పొరేట్ లైసెన్స్ ఆఫీసర్ సంపత్ ఎకౌంట్స్ ఆఫీసర్ లు అన్నారు. మహాత్మా పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మహాత్మా పూలే చేసిన పోరాటాల కారణంగానే నేడు బడుగు వర్గాలు సమాజంలో గౌరవ జీవనాన్ని, పదవులను దక్కించుకోగలిగారని అన్నారు. పూలే ఆశయాన్ని ముందు తీసుకెళ్తేనే ఆయన కోరుకున్న సామాజిక న్యాయం సిద్ధిస్తుందని తెలిపారు. కొందరు స్వార్థపరులు సృష్టించిన



కుల వ్యవస్థను నిర్మూలించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కడానికి పూలే దంపతులు నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ప్రకాష్ జాయింట్ సెక్రటరీ, నామా శ్రీనివాస్ జి వెంకటస్వామి సెంట్రల్ కమిటీ మెంబర్, కార్పొరేట్ కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, రామకృష్ణ, నాగరాజు, సురేష్, నరేష్, రమేష్ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఏకైక ఉపాధ్యాయురాలే విద్యా విధానంలో ఆటంకం : ఎన్జీఓ అధ్యక్షులు లోహాజీ

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 28 ప్రజా జ్యోతి:** నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన ఎన్జీఓ, వివేకా వర్ధిని సోషియో ఎకనామి వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షులు శ్ వైరాగడే లోహాజీ శుక్రవారం రాళ్లపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులతో సమీక్ష చేసి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించిన అధ్యక్షులు, విద్యార్థులు మంచి ప్రతిభ చూపిస్తున్నారని మెచ్చుకున్నారు. విద్యార్థుల ఔత్సాహిక ప్రవర్తనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి పాఠశాల ఒకే ఒక ఉపాధ్యాయురాలి సహాయంతో నడుస్తోందని, ఇది విద్యా ప్రక్రియకు ప్రతికూల ప్రభావం చూపవచ్చని స్కూల్ ఉపాధ్యాయురాలు జరుపుల విజేష్ నాయక్ తెలిపారు. ఈ సమస్యను అవగాహనలోకి తీసుకున్న శ్రీ లోహజీ, విద్యార్థుల మరియు ఉపాధ్యాయురాల అభ్యర్థనను గుర్తించి, సొసైటీకి తగిన విరాళాలు వస్తే వెంటనే రెండవ ఉపాధ్యాయుని నియమించడానికి



ప్రయత్నిస్తామని వాగ్దానం చేశారు. 80జి పన్ను మినహాయింపు అర్హతలు కలిగిన ఈ సొసైటీ, విద్యా రంగంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్శనలో పాఠశాల ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాజ్రుల్ నగర్ పరిధిలో ప్రారంభించబడే వైన్ షాపును వేరే చోటికి మార్చాలని డిమాండ్

**సిర్పూర్ (టి) నియోజకవర్గం నవంబర్28, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని ఇస్ గాం. నజ్రుల్ నగర్ పరిధిలోని ఏర్పాటు చేస్తున్న వైన్ షాప్ ని గ్రామానికి 500 మీటర్లు దూరంలో ఏర్పాటు చేయాలని ప్రజాసంఘా ల ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా




ఐద్వా,డివైఎఫ్ఐ,కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు దుర్గం అనిత,కార్తీక్,దినకర్ మాట్లాడు తూ.నజురుల్ నగర్ గ్రామ పంచాయతీకి కేటాయించిన వైన్ షాపు గతంలో పెంచికలపేట మెయిన్ రోడ్డుకు పంచశీల నగర్ లో ఏర్పాటు చేశారు ఈ సంవత్సరం ఆ షాపును ఇంకా 500 మీటర్లు ముందుకు జరిపి ఇండ్ల మధ్యలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైన్ షాపును ఏర్పాటు చేస్తున్నారు ఇండ్ల మధ్య లో ఏర్పాటుచేయడం వల్ల మందు బాబుల వల్లమహిళలకు అదే విధంగా విద్యార్థులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారని మహిళలకు సాయంత్రం పూట జన సాంద్రత ఎక్కువ ఉండే ప్రాంతం కాబట్టి మందు బాబుల వలన మహిళలకు . విద్యార్థులకు అసభ్యంగా ప్రవర్తించే అవకాశం ఉంది కావున ఈ వైన్ షాప్ నజురుల్ నగర్ గ్రామ పంచాయతీకి 500 మీటర్లు దూరంగా నామనగర్ వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసి మహిళలకు విద్యార్థినులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వైన్ షాపును గ్రామానికి 500 మీటర్లు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని జిల్లా ఎక్సైజ్ అధికారి తో మాట్లాడి వైన్ షాపును 500 మీటర్లు దూరం ఉండే విధంగా మహిళలకు విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు అలాగే బాల్య వివాహాలను అరికట్టేందుకు నజ్రుల్ నగర్.ఇస్ గాం లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్. ఐధ్వ సంగం జిల్లా సాయ కార్యదర్శి నంది పద్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజ ఆనంద్,ఐద్వా జిల్లా ఉపాధ్య క్షురాలు మమతా రానా, ఇస్గాం ఐద్వా మండల కార్యదర్శి సుచిత్ర ఉత్తర మండల్ లలిత సర్కార్ రింకు మండల్ పుష్ప మిత్ర గౌరీ పాల్ కణన్ సర్కార్ గ్రామ ప్రజలు ఆశితోష్ మండల్,రంజిత్ సర్కార్ జగదీష్ బారాయ్, డివైఎఫ్ఐ మండల నాయకులూ ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు

# హిల్ట్ పాలసీ పై బహిరంగ చర్చకు మంత్రి ఉత్తమ్ కుమార్ సిద్ధమా

**హిల్ట్ పాలసీపై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**



**ర్మల్, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ ప్రతిపక్షాలకు అర్థం కాలేదనడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దివాళాకోరుతనానికి నిదర్శనం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విధానంలో పారదర్శకత ఉంటే, దానిపై చర్చించేందుకు అసెంబ్లీని ఎందుకు సమావేశపరచడం లేదని అన్నారు. హిల్ట్ పాలసీ అత్యంత పారదర్శకంగా ఉందని, ఎలాంటి కుంభకోణానికి అస్కారం లేదంటున్న మంత్రి ఉత్తమ్ ఈ విధానంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు . ఓపెన్ డిబేట్ కు మంత్రి సిద్ధపడితే శనివారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ మీడియా పాయింటులో జర్నలిస్టుల సమక్షంలో చర్చకు తాను సిద్ధం అని తెలిపారు. లేదంటే డేట్, టైమ్, వేదికను మంత్రి ఖరారు చేసినా తనకు అభ్యంతరం లేదన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమే అని సవాల్ విసిరారు. హిల్ట్ పాలసీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని, దీనిపై గతబీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చర్చ జరిగిందంటున్న మంత్రి ఉత్తమ్ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారా. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామిక భూముల బదలాయింపులలో జరిగిన తప్పిదాలను బయటపెడుతామని మీ క్యాబినెట్ సబ్ కమిటీ సహచరులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు మాట్లాడారు కదా, మరి ఎందుకని బయటపెట్టడం లేదు. బీఆర్ఎస్ పెద్దలతో మీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ ఏంటి అని ప్రశ్నించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే పరిశ్రమలను నగరం బయటకుపంపుతున్నట్లు మంత్రి ఉత్తమ్ గారు చెప్పారు. సరే పరిశ్రమలను ఎక్కడికి తరలిస్తున్నారో వారికి ఎక్కడ భూములను కేటాయించారో ఎందుకని చెప్పడం లేదన్నారు. పరిశ్రమలకు చెందిన 9,292 ఎకరాల భూముల్లో నిర్మాణాలు చేసుకోవచ్చంటూ వాటిని ఆ ల్యాండ్ ఓనర్లకే అడ్డికి పావుశేరు ధరలకే ఎందుకు కట్టబెడుతున్నారు. రూ 6 లక్షల30 వేల కోట్ల విలువైన భూములను కేవలం రూ. 5 వేల కోట్లకే కట్టబెట్టడం కుంభకోణం కాక మరేంటని ప్రశ్నించారు. రూ. 6 లక్షల 29 వేల కోట్ల కుంభకోణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సహా మొత్తం క్యాబినెటుకు, కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలకు భాగస్వామ్యం ఉంది. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్నది ల్యాండ్ కన్వర్షన్ కాదు, ల్యాండ్ లూటీకి పాల్పడుతోంది. రాష్ట్రాన్ని ల్యాండ్ లూటీ మాఫియా రాజ్యమేలుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ల్యాండ్ లూటీ మాఫియా డాన్ లా, మంత్రులు ల్యాండ్ లూటీ గ్యాంగ్ స్టర్లుగా వ్యవహరిస్తున్నారు. హిల్ట్ పాలసీలో ఎలాంటి అవినీతి లేదంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి తక్షణమే అసెంబ్లీని సమావేశపరచాలి. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే హిల్ట్ పాలసీని అమలు చేయాలి. ఈ పాలసీని అమలు చేసేందుకు జారీ చేసిన జీవో-27ను తక్షణమే రద్దు చేయాలి. లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ పాలసీ రద్దుకు భారీ ఉద్యమం చేపడతామని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.



# రైతులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను విరమింప చేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జీ.విఠల్ రెడ్డి గారు

**కుంటాల, నవంబర్ 28(ప్రజా జ్యోతి):** కుంటాల మండల కేంద్రంలో రైతుల కోరిక మేరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కుంటాల మండలంలోని దీక్షా శిబిరానికి వెళ్లి రైతులతో మాట్లాడటం జరిగింది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారికి దీక్షను విరమించండి మీరు ప్రస్తావించిన సమస్యలను తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతాను అని చెప్పటం జరిగింది. ఇదివరకే మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారితో చరవాణి ద్వారా మాట్లాడటం జరిగిందని ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం తీసుకుని ప్రకటిస్తానని తెలపడం జరిగింది. రైతులు చేస్తున్న దీక్షను విరమింప చేసి రైతుల అందరితో కలిసి నిర్మల్ జిల్లా కలెక్టర్ గారి దగ్గరికి వెళ్లి ఈ సమస్యలను వివరించడం జరిగింది కలెక్టర్ గారు ఈ విషయాలను ప్రభుత్వంకు వివరిస్తానని చెప్పటం జరిగింది.

# గోండు గూడ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తా

**గోండు గూడలకు రాజ్యం క ల్పించిన ఘనత కేసీఆర్ దే**

**గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నేరడిగొండ, నవంబర్ 28, (ప్రజా జ్యోతి):** నెరడి గొండ మండలంలోని ఇజ్జార్ జిపి పరిధిలోని మా రుమాల గోండు గూడ గ్రామా న్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘనంగా స్వా గతం పలికారు. అనంతరం గ్రా మస్తులు, మహిళలు శాలువా తో సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గూడాలకు రా జ్యం కల్పించిన ఘనత కేసీ ఆర్ దని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, రమేష్, అనిల్ యాదవ్, భారత్, రవీం దర్, గంగాసింగ్, నజీర్, రాహు ల్ తదితరులు ఉన్నారు.



# ఏకగ్రీవానికి మొగ్గు చూపుతు న్న ఆదివాసి గిరిజనులు



**సిరికొండ మండలంలో 6 గ్రామ పంచాయతీ లు ఏకగ్రీవంగా తీర్మానం**

**సిరికొండ, నవంబర్ 28, (ప్రజా జ్యోతి ):** సిరికొండ మండలం ఆదివాసి గ్రామాల గ్రామ పంచాయతీల ప్రజలు ఏకగ్రీవ ఎన్నిక కే ప్రాధా న్యత ఇస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో సిరికొండ మండలంలో దాదా పు అధిక శాతమంది ఆదివాసి గిరిజనులే ఉన్నారు. అయితే ఆదివాసి గిరిజన గ్రామాల ప్ర జలు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు నిర్వహిస్తూ తీర్మానాలు చేస్తున్నారు. ప్రత్యే క సమావేశం నిర్వహించుకుని గ్రామంలో మంచి నాయకున్ని ఎన్నుకొని ఏకగ్రీవంగా సర్పంచ్ పదవితో పాటు వార్డు మెంబర్ల ను కూడా నియమించుకొని ఏ కగ్రీవంగా ఎన్నుకొంటూ తీర్మా నాలు చేస్తున్నారు. ఇదివరకు సిరికొండ మండలంలో ఆరు గ్రా మపంచాయతీలకు ఏకగ్రీవ ఎ న్నికలు జరిగినట్లు తెలుస్తోంది. అక్కడ ఎవరు కూడా నామి నే షన్లు వేయకుండా ముందు గా నే గ్రామంలో కూర్చొని ఏ కగ్రీ వంగా తీర్మానం చేసి ప్రకటిం చుకుంటున్నారు. ఇదిలా ఉం డగా పంచాయితీలో గ్రామస్తు ల సమావేశంలో నిర్ణయించిన వార్డు మెంబర్లు, సర్పంచు అ భ్య ర్థులను ఎన్నికల నామి నేషన్ ల కేంద్రానికి తీసుకెళ్లి నామినే షన్ వేయిస్తున్నారు. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ని ర్ణయించుకుని వారి నామినేష న్ లు మాత్రమే వేస్తున్నారు. ఇ ప్పటి వర కు సిరికొండ మండ లంలో ఆరు గ్రామ పంచాయతీ లకు ఏకగ్రీ వంగా ఎన్నుకొని నా మినేషన్లు వేశారు. సిరికొండ మండలంలో ఆరు గ్రామపంచా యతీలకు ఏకగ్రీవంగా సర్పంచ్ పదవులకు తీర్మానం చేసిన వారి వివరాలు ఇలా ఉన్నా యి. రిమ్మ గ్రామ పంచాయతీ కి పెందూర్ జంగుబాయి, కుంట గూడా గ్రామ పంచాయతీ స ర్పంచ్ గా కుమ్ర మీరాబాయి, కన్నాపూర్ గ్రామ పంచాయతీ నుంచి సిడాం బాలాదేవి, రా యి గూడ పెందూర్ లక్ష్మన్,జెం డ గూడ సిడాందేవు బాయి,నా రాయణపూర్ చిక్రం విమలాబా యి లను సర్పంచ్ లు గా ఏక గ్రీవంగా ఎన్నుకొని తీర్మానం చే శారు.



